## సంక్షిప్త గృహ తిరువారాధన

**(జెట్ వారి శ్రీపతి స్తుతిమాల ఆధారంగా రూపొందించబడినది)**

స్నానముచేసి పరిశుద్ధ వస్త్రములను ధరించి తిరునామము ధరించి సంధ్యావందనాది కార్యక్రమములు ముగించుకొని పెరుమాళ్ళకు దక్షిణమున, ఉత్తరము లేక తూర్పుముఖముగా కూర్చొని తిరువారాధన చేయవలెను.

**అమర్యాదః క్షుద్రశ్చలమతిః అసూయా ప్రసవభూః**
**కృతఘ్నో దుర్మానీ స్మరపరవశో వంచనపరః ।**
**నృశంసః పాపిష్ఠః కథమహమితో దుఃఖజలధేః**
**అపారాదుత్తీర్ణః తవ పరిచరేయం చరణయోః ॥**
**హే భగవన్ త్వామేవ ప్రాప్యత్వేన ప్రాపకత్వేన**
**అనిష్టనివారకత్వేన యథావస్థిత స్వరూప రూప**
**గుణ విభూతి లీలోపకరణమనుసంధాయ**
**త్వామేవ శరణమహం ప్రపద్యే ॥**
**నమో నమో వాఙ్మనసాతిభూమయే**
**నమో నమో వాఙ్మనసైక భూమయే**
**నమో నమోఽనంత మహావిభూతయే**
**నమో నమోఽనంత దయైక సింధవే ॥**



అనుచు పెరుమాళ్ళకు నమస్కారము చేసి, ఎడమ చేతిలో కుడిచేతిచే, కుడిచేతిలో ఎడమచేతిచే తిరిగి ఎడమచేతిలో కుడిచేతిచే (తాళత్రయం కృత్వా) ఇట్లు ముమ్మార్లు చప్పట్లు కొట్టుకొని

కవాటముద్ఘాట్య (దేవమందిర ద్వారములను తెరచి)
**కౌసల్యాసుప్రజా రామ పూర్వాసంధ్యా ప్రవర్తతే ।**
**ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికమ్ ॥**

**ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద ఉత్తిష్ఠ గరుడధ్వజ ।**
**ఉత్తిష్ఠ కమలాకాంత త్రైలోక్యం మంగళం కురు ॥**

**నాయఘనాయ్ నిన్దనందగోపన్** అను పాశురముతో కూడ పెరుమాళ్ళను మేలుకొలిపి ముందు దినము సమర్పించిన పూలు మొదలైన నిర్మాల్యములను తొలగించి ఆఘ్రాణించి త్రొక్కుడుపడని ప్రదేశమున వేయవలెను. తరువాత దేవమందిరమును తుడిచి నీళ్ళుచల్లి మరల తుడిచి ముగ్గులుపెట్టి పాత్రశుద్ధిచేసి దీపమును వెలిగింపవలెను. దీపమును నేతితోకాని నూవుల నూనెతోగాని వెలిగించుట శ్రేష్ఠము. ఈ కార్యక్రమములు చేయుచున్నప్పుడు తమకు వచ్చిన వేదమంత్రములను గాని, స్తోత్రములను గాని చదువుట మంచిది.

**ఓం భగవతో బలేన భగవతో వీర్యేణ భగవతస్తేజసా భగవతః కర్మణా భగవతః కర్మ కరిష్యామి** అను సంకల్పము చెప్పికొని

**భగవానేవ స్వనియామ్య స్వరూప స్థితి ప్రవృత్తి స్వశేషతైకరసేన అనేనాత్మనా స్వకీయైరేవ దేహేంద్రియాంతఃకరణైః స్వకీయ కల్యాణ తమ ద్రవ్యమయాన్ ఔపచారికాభ్యవహారిక సాంస్పర్శిక సాందృష్టికాది సమస్త భోగాన్ అతిప్రభూతాన్ అతిసమగ్రాన్ అత్యంత భక్తియుక్తాన్ అఖిలపరిజనపరిచ్ఛదాన్ విధాయ స్వస్మై స్వప్రీతయే స్వయమేవ ప్రతిపాదయతుముపక్రమతే ॥**

**కూర్మాదీన్ దివ్యలోకాన్ తదనుమణిమయం మండపం తత్రశేషం**
**తస్మిన్ ధర్మాధిపీఠం తదుపరికమలం చామరగ్రాహిణీశ్చ ।**
**విష్ణుం దేవీర్విభూషాయుధగణమురగం పాదుకే వైనతేయం**
**సేనేశం ద్వారపాలాన్ కుముదముఖగణాన్ విష్ణుభక్తాన్ ప్రపద్యే ॥**

**సవ్యం పాదం ప్రసార్య శ్రితదురితహరం దక్షిణం కుంచయిత్వా**
**జానున్యాదాయ సవ్యేతరమితరభుజం నాగభోగే నిధాయ ।**
**పశ్చాద్బాహుద్వయేన ప్రతిభటశమనే ధారయన్ శంఖచక్రే**
**దేవీర్భూషాదియుక్తో జనయతు జగతాం శర్మ వైకుంఠనాథః ॥**

**శ్రీమన్నారాయణ! సమస్తపరివారేణ ఆరాధనాయ అభిముఖో భవ । యావద్యాగసమాప్తిః అత్రైవ సన్నిధిం కురు**



అని అంజలి ఘటించి ప్రార్థింపవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ**
**శ్రీమతే నారాయణాయ నమః**
**శ్రీ భూ నీళా గోదాది దేవీభ్యో నమః**
**శ్రీ పరాంకుశ, పరకాల, యతివర, వరవరమున్యాది**
**ఆళ్వారాచార్యేభ్యో నమః**

అనుచు సమస్త పరివారమును ఆళ్వారులను, ఆచార్యులను ధ్యానించి

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః స్వాగతం సమర్పయామి**

అనుచు స్వాగతముద్రను ఘటించి
పెరుమాళ్ళకు ఎదురుగా...

| | | |
| --- | --- | --- |
| | స్నాన పాత్ర | |
| (కుడిచేతివైపు) అర్ఘ్యపాత్ర | పాద్యపాత్ర | ఆచమనీయ పాత్ర (ఎడమచేతివైపు) |
| | శుద్ధజలపాత్ర | పతత్గ్రహపాత్ర |



పంచపాత్రలనుంచి[1] ఆరవపాత్రయైన పతత్ పాత్రను వాటి ప్రక్కన ఉంచుకొనవలెను. పంచపాత్రలందు ఓంకారమునుచ్చరిచుచు తీర్థము పోసి గంధ పుష్పాక్షత తులసీదళముల నుంచవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః రత్నసింహాసనం సమర్పయామి భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యేమాక్ష భిర్యజత్రాః స్థిరైరంగైస్తుష్టువాగ్ం సస్తనూభిః । వ్యశేమ దేవహితం యదాయుః**

అనుచు కూర్చుండుటకై రత్నసింహాసనము సమర్పించినట్లు భావించి తులసీ పుష్పములను సమర్పింపవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః అర్ఘ్యం సమర్పయామి**

**ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥**[2]

అర్ఘ్యపాత్రలోని తీర్థమును ఒక పర్యాయము స్వామి వారి చేతికిచ్చినట్లు భావించి ఆ తీర్థమును పతత్గ్రహపాత్రలో ఉంచవలెను.

1. కొందరు అర్ఘ్యాది పాత్రలను ఆగ్నేయాది కోణములందుంచెదరు.
2. సమయాదులవలన వేదమంత్రములు అవసరము లేదని భావించినచో వాటిని వదలి పెట్టవచ్చును.



[1]ఉద్ధరిణను శుద్ధజలపాత్రలో ముంచి తీసి ఉద్ధరిణలోని జలమును పతత్ గ్రహపాత్రలో పరిహరింపవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః పాదయోః పాద్యం సమర్పయామి**

**త్రీణి పదా విచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః**

**తతో ధర్మాణి ధారయన్న్**

అనుచు పాద్యపాత్రలోని తీర్థమును పాదములు కడుగుకొనుటకై రెండు పర్యాయములు సమర్పించినట్లు భావించి పతత్ గ్రహపాత్రలో ఉంచవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః ముఖే ఆచమనీయం సమర్పయామి**
**అపః పునంతు పృథివీం పృథివీ పూతా పునాతు మాం ।**
**పునంతు బ్రహ్మణస్పతిర్బ్రహ్మా పూతా పునాతు మాం ॥**

1. అర్ఘ్యము, పాద్యము, ఆచమనము, స్నానములన్నిటికి ఒకే ఉద్ధరిణను వాడుదురు కావున ప్రతి కైంకర్యము తరువాత దానిని శుద్ధజలపాత్రలో ముంచి (కడిగినట్లు భావించి) ఆ తీర్థమును పతత్ గ్రహపాత్రలో ఉంచి తరువాతి కైంకర్యమునకు వాడుకొనవలెను.

www.yadagirigutta.com

అనుచు ఆచమనీయ పాత్రలోని జలమును ఆచమనమునకై ముమ్మారు ఇచ్చుచు ఆ జలమును పతత్గ్రహపాత్రలో ఉంచవలెను.

తరువాత **సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః దంతకాష్ఠ** (పండ్లపుల్ల) **జిహ్వానిర్లేఖన** (నాలుక గీయుట) **గండూషణ** (పుక్కిలించుట) **ముఖప్రక్షాళన** (ముఖము కడుగుట) **తాంబూల** (తాంబూలము) **తైలాభ్యంజన** (తలకు నూనె అంటుట) **అంగోద్వర్తన** (ఒడలుపట్టుట) **ఆమలకచూర్ణహరిద్రాలేపన** (నలుగుపెట్టుట) **స్నానకూర్చ ప్రసారణాని సమర్పయామి**

అనుచు ఆయాకైంకర్యములను పెరుమాండ్లకు సమర్పించినట్లు భావించుకొనవలెను.

మరల అర్ఘ్య, పాద్య, ఆచమనములను **సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః** అనుచు అర్పించవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః స్నానం సమర్పయామి**

**ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యో వశ్శివ తమోరసస్త్య భాజయతేహనః । ఉశతీరివ**



**మాతరః । తస్మా అరంగమామవో యస్యక్షయాయ జిన్వథ । ఆపో జన యథాచనః ।**

**తచ్ఛంయోరావృణీమహే । గాతుం యజ్ఞాయ । గాతుం**

**యజ్ఞపతయే । దైవీ స్వస్తిరస్తు నః । స్వస్తిర్మానుషేభ్యః । ఊర్ధ్వం**

**జిగాతు భేషజం । శంనో అస్తు ద్విపదే । శం చతుష్పదే ।**

**ఓం శాంతిః శాంతిః శాంతిః ॥**

**శంనో మిత్రః శం వరుణః । శంనో భవత్వర్యమా । శంన ఇంద్రో**

**బృహస్పతిః । శంనో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే । నమస్తే**

**వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ**

**వదిష్యామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి ।**

**తన్మామవతు। తద్వక్తారమవతు । అవతు మాం । అవతు వక్తారం**



**। ఓం శాంతిః శాంతిః శాంతిః ॥**

**సహనావవతు । సహనౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।**

**తేజస్వినావధీతమస్తు । మా విద్విషావహై ।**

**ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥**

ఇత్యాది మంత్రములచేత స్నానపాత్రలోని నీటిని తులసీదళములచే స్వామిపై చిలకరించుచు స్నానము చేయించినట్లు భావింపవలెను. లేక విగ్రహములు లేక సాలగ్రామములున్నచో చిన్న పళ్ళెములో ఉంచుకొని (అవకాశమున్నచో పంచామృతముచే) స్నానము చేయింపవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః ప్లోతవస్త్రం సమర్పయామి**

అనుచు వస్త్రముచే తడి ఒత్తినట్లు భావింపవలెను.

**సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః స్నానానంతరం శుద్ధ ఆచమనీయం**



**సమర్పయామి** అనుచు ఆచమనీయమును సమర్పించవలెను.

సమస్త పరివారాయ సర్వ దివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః ॥ అలంకారాసనం సమర్పయామి
సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః దివ్యవస్త్రయుగ్మం సమర్పయామి

**యువాసువాసాః పరివీత ఆగాత్స ఉ శ్రేయాన్భవతి**

**జాయమానః । తం ధీరాసః కవయ ఉన్నయంతి స్వాధియో**

**మనసా దేవయంతః ॥**

అనుచు స్వామికి, అమ్మవారికి వస్త్రములను సమర్పించినట్లు భావించి తులసి గాని, పుష్పములనుగాని సమర్పించుకొనవలెను.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః ఊర్ధ్వ పుండ్రాన్ సమర్పయామి
విష్ణోరరాటమసి విష్ణోః పృష్ఠమసి విష్ణోః శ్నప్త్రేస్థో
విష్ణోః స్యూరసి విష్ణోః ధ్రువమసి వైష్ణవమసి విష్ణవే త్వా ॥

స్వామికి, అమ్మవారికి ఊర్ధ్వపుండ్రములను పెట్టినట్లు భావించాలి.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః యజ్ఞోపవీతం సమర్పయామి

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచశుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః

స్వామికి యజ్ఞోపవీతము ధరింపజేసినట్లు భావించి తులసీదళములను సమర్పింపవలెను.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః దివ్యశ్రీచందనం సమర్పయామి
గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియం ॥

స్వామికి, అమ్మవారికి చందనమును సమర్పించవలెను.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః దివ్యాయుధాని దివ్యాభరణాని
సమర్పయామి
ఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీః
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే ॥
స్ఫురత్కిరీటాంగదహారకంతికామణీంద్రకాంచీగుణనూపురాదిభిః
రథాంగకంతాసి గదా ధనుర్వరైః లసత్తులస్యావనమాలయోజ్జ్వలం



స్వామికి, అమ్మవారికి ఆయుధములు, పుష్పమాలలు సమర్పించినట్లు భావించి తులసీ, పుష్పములు సమర్పింపవలెను.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః తులసీదళైః పుష్పైశ్చ పూజయామి

ఓం కేశవాయ నమః । ఓం నారాయణ నమః ।
ఓం మాధవాయ నమః । ఓం గోవిందాయ నమః ।
ఓం విష్ణవే నమః । ఓం మధుసూదనాయ నమః ।
ఓం త్రివిక్రమాయ నమః । ఓం వామనాయ నమః ।
ఓం శ్రీధరాయ నమః । ఓం హృషీకేశాయ నమః ।
ఓం పద్మనాభాయ నమః । ఓం దామోదరాయ నమః ।
ఓం సంకర్షణాయ నమః । ఓం వాసుదేవాయ నమః ।
ఓం ప్రద్యుమ్నాయ నమః । ఓం అనిరుద్ధాయ నమః ।
ఓం పురుషోత్తమాయ నమః । ఓం అధోక్షజాయ నమః ।
ఓం నారసింహాయ నమః । ఓం అచ్యుతాయ నమః ।
ఓం జనార్దనాయ నమః । ఓం ఉపేంద్రాయ నమః ।
ఓం హరయే నమః । ఓం శ్రీకృష్ణాయ నమః ।

వీలైనచో అమ్మవారికి అష్టోత్తరశతముచే కుంకుమార్చనను, స్వామివారికి అష్టోత్తరశతముచే పుష్పములు లేక తులసిచే



పూజింపవలెను. చివరకు

ఓం శ్రీమహాలక్ష్మ్యైనమః । ఓం శ్రీదేవ్యై నమః ।
ఓం శ్రీభూదేవ్యై నమః । ఓం శ్రీనీళాదేవ్యై నమః ।
ఓం శ్రీ గోదాదేవ్యై నమః । ఓం శ్రీఅనంతాయ నమః ।
ఓం శ్రీగరుడాయ నమః । ఓం శ్రీపరాంకుశాయ నమః ।
ఓం శ్రీమతే రామానుజాయ నమః । ఓం శ్రీమద్వరవరమునయే నమః ।
ఓం స్వాచార్యేభ్యో నమః । ఓం పూర్వాచార్యేభ్యో నమః ।

అనుచు పరివార దేవతలను ఆచార్యవర్యులను పుష్పాదులచే అర్చింపవలెను[1].

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః ధూపమాఘ్రాపయామి

మూర్ధానం దివో అరతిం పృథివ్యా

వైశ్వానరమృతాయ జాతమగ్నిమ్ ।

కవిగ్ం సమ్రాజమతిథిం

1. సువాసనగల పువ్వులు అర్చనయందు వాడుట శ్రేష్ఠము.



జనానామాసన్నాపాత్రం జనయన్త దేవాః ॥

అనుచు శుమందు లేక అగరువత్తులను వెలిగించవలెను.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః దీపం దర్శయామి

ఉద్దీప్యస్వ జాతవేదోఽపఘ్నం నిరృతిం మమ ।

పశూగ్ంశ్చ మహ్యామావహ జీవనం చ దిశో దిశ ॥

అనుచు దీపమును స్వామికి చూపవలెను.

సమస్త పరివారాయ సర్వదివ్యమంగళ విగ్రహాయ శ్రీమతే
నారాయణాయ నమః ధూపదీపానంతరం శుద్ధ
ఆచమనీయం సమర్పయామి.

అనుచు ఆచమనీయ పాత్రలోని జలమును స్వామికి నివేదించి పతత్ గ్రహ పాత్రలో ఉంచవలెను.

వీలైనచో చతుర్వేదములలోని మొదటి మంత్రములను, అథర్వశిరోపనిషత్తులోని ఓమిత్యగ్రే వ్యాహరేత్ అను మంత్రమును, ఆపస్తంబ సూత్రములలోని తొలిసూత్రములను, రామాయణ, భాగవత, భారత

www.yadagirigutta.com

(భగవద్గీత) విష్ణుపురాణాదులు, స్తోత్రములు, శ్రీభాష్యము మొదలగు వాటిలోని తొలి శ్లోకములను నివేదించిన తరువాత శేవాకాలము చేయవలెను.

**ఆళ్వార్ తిరువడిగళే శరణం**
**శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవం**
**యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిం ॥**

**లక్ష్మీనాథ సమారంభాం నాథయామునమధ్యమాం**
**అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం ॥**

**యో నిత్యమచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ**
**వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే**
**అస్మద్గురోః భగవతోఽస్య దయైకసింధోః**
**రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥**

**మాతా పితా యువతయస్తనయా విభూతిః**
**సర్వం యదేవ నియమేన మదన్వయానామ్**
**ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం**
**శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥**



**భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ**
**శ్రీభక్తిసారకులశేఖర యోగివాహాన్**
**భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్రమిశ్రాన్**
**శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్ ॥**

తరువాత అవకాశమున్నచో తిరుప్పల్లాండు, తిరుప్పళ్ళియెచ్చి, తిరుప్పావై అనుసంధానింపవలెను.

తరువాత స్వామికి తిరిగి అర్ఘ్య, పాద్య, ఆచమనములను ఆయా పాత్రలలోని తీర్థముచే సమర్పించి ఆ తీర్థమును పతత్ గ్రహపాత్రలో ఉంచవలెను.

పెరుమాండ్ల ముందున్న స్థలమును శుద్ధిచేసి ఆరగింపు చేయు ప్రసాదము మొదలగు వానిని పళ్ళెరములో ఉంచి **ఓం అస్త్రాయ ఫట్** అని ప్రసాదమును ప్రోక్షించి సురభిముద్ర[1]ను చూపి **ఓం కవచాయ హుమ్** అని పరిషేచనము చేసి

**యాప్రీతిర్విదురార్పితే మురరిపో కుంత్యర్పితే యాదృశీ**
**యా గోవర్ధనమూర్ధ్ని యా చ పృథుకే స్తన్యే యశోదార్పితే**
**భారద్వాజ సమర్పితే శబరికాదత్తేఽధరే యోషితాం**
**యా ప్రీతిర్మునిపత్ని భక్తి రచితేఽప్యత్రాపి తాం తాం కురు ॥**

1. రెండుచేతులలో అంగుష్ఠములు, చూపుడువ్రేళ్ళు, చిటికెనవ్రేళ్ళు, కుడిచేతి (మధ్యమ) పెద్దవ్రేలు, ఎడమచేతి ఉంగరపువ్రేలు కలిపి మిగిలిన వ్రేళ్ళను ముడిచినచో అది సురభిముద్రయగును.



అని ప్రార్థించుచు[1] గ్రాసముద్రచే

**ఓం దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినోర్బాహుభ్యాం ।**

**పూష్ణో హస్తాభ్యామాదదే ॥**

అనుచు ఆరగింపు చేయవలెను. వీలైనచో అష్టాక్షరినో, ద్వాదశాక్షరినో 108 పర్యాయములు జపించుచు, ఆ సమయమున స్వామి తనపరివారముతో కలసి ప్రసాదాదులను సంతోషముతో ఆరగింపు చేయుచున్నట్లు భావింపవలెను.

**మధ్యే మధ్యే ఉదకపానీయం సమర్పయామి**
అనుచు శుద్ధోదకమును
**ఉత్తరాపోశనం సమర్పయామి** అనుచు ఉత్తరాపోశనమును
**హస్తే ప్రక్షాళయామి** అనుచు హస్తప్రక్షాళనమును
**పాదౌ ప్రక్షాళయామి** అనుచు పాదప్రక్షాళనమును
**గండూషణం సమర్పయామి** అనుచు పుక్కిలింపు తీర్థమును
**పునః ఆచమనీయం సమర్పయామి** అనుచు ఆచమనమును ఆయా పాత్రలలోని జలముచే సమర్పింపవలెను.

1. ఎడమ చేతితో కుడిమోచేతిని పట్టుకొని కుడిచేతిలోని వ్రేళ్ళనన్నిటిని ముందకు చాపినట్లు పట్టుకొనినచో అదిగ్రాసముద్రయగును.



నిలబడి కర్పూరహారతి వెలిగించి స్వామికి చూపుచు

**శ్రియః కాంతాయ కల్యాణనిధయే నిధయేఽర్థినాం ।**
**శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥**

**లక్ష్మీచరణలాక్షాంక సాక్షాత్ శ్రీవత్సవక్షసే ।**
**క్షేమంకరాయ సర్వేషాం శ్రీరంగేశాయ మంగళమ్ ॥**

**అస్తు శ్రీస్తన కస్తూరీవాసనా వాసితోరసే ।**
**శ్రీహస్తిగిరినాథాయ దేవరాజాయ మంగళమ్ ॥**

**కమలాకుచ కస్తూరీ కర్దమాంకితవక్షసే ।**
**యాదవాద్రి నివాసాయ సంపత్పుత్రాయ మంగళమ్ ॥**

**నీలాచలనివాసాయ నిత్యాయ పరమాత్మనే ।**
**సుభద్రాప్రాణనాథాయ జగన్నాథాయ మంగళమ్ ॥**

**స్వోచ్ఛిష్ట మాలికాబంధగంధబంధుర జిష్ణవే ।**
**విష్ణుచిత్త తనూజాయై గోదాయై నిత్యమంగళమ్ ॥**

**శ్రీనగర్యాం మహాపుర్యాం తామ్రపర్ణీ ఉత్తరే తటే ।**

శ్రీ తంత్రిణీ మూలధామ్నే శఠకోపాయ మంగళమ్ ॥

శేషో వా సైన్యనాథోవా శ్రీపతిర్వేతి సాత్త్వికైః ।
వితర్క్యాయ మహాప్రాజ్ఞైః భాష్యకారాయ మంగళమ్ ॥

తులామూలావతీర్ణాయ తోషితాఖిలసూరయే ।
సౌమ్యజామాతృ మునయే శేషాంశాయాస్తు మంగళమ్ ॥

మంగళాశాసనపరైః మదాచార్యపురోగమైః ।
సర్వైశ్చ పూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్ ॥

మానోహిగ్ంసీజ్జాతవేదో గామశ్వం పురుషం జగత్ ।
అభిభ్రదగ్న ఆగహి శ్రియామాపరిపాతయ ॥

తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః ।
దివీవ చక్షురాతతమ్ ॥

తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ం సస్సమింధతే ।
విష్ణోర్యత్పరమం పదమ్ ॥

పర్యాప్త్యా అనంతరాజాయ సర్వస్తోమోతి రాత్ర ఉత్తమ
మహర్భవతి సర్వస్యాప్త్యై సర్వస్య దిత్యై సర్వమేవ తేనాప్నోతి
సర్వం జయతి ॥



ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి ।
తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥

ఓం మహాదేవ్యై చ విద్మహే విష్ణుపత్న్యై చ ధీమహి ।
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥

దేవస్య అనంత భోగోఽస్తు । దేవ్యాః అనంత భోగోఽస్తు ॥

తరువాత సాయిత్తురుళ అనుచు **పల్లాండు పల్లాండు** పాశురమును చదువుచు హారతినిచ్చి, **శిత్తుంశిరుకాలే, వంగక్కడల్ కడైంద** పాశురములను రెండేసిమార్లు చదువుచు చామరమును వీయవలెను.

తరువాత పంచపాత్రలలోని తీర్థమును పెద్దగా ఉన్న పతత్గ్రహ పాత్రలో ఉంచి ఈ క్రింది శ్లోకములు, పాశురములు చదువుచు తీర్థ వినియోగము చేయవలెను.

సర్వదేశ దశా కాలేష్వవ్యాహత పరాక్రమా ।
రామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతామభివర్ధతామ్ ॥

శ్రీరామానుజార్య దివ్యాజ్ఞా ప్రతివాసరముజ్జ్వలా ।
దిగంతవ్యాపినీ భూయాత్ సా హి లోకహితైషిణీ ॥

శ్రీమన్ శ్రీరంగ శ్రియమనుపద్రవామనుదినం సంవర్ధయ ।
శ్రీమన్ శ్రీరంగ శ్రియమనుపద్రవామనుదినం సంవర్ధయ॥



నమశ్శ్రీశైల నాథాయ కుంతీనగర జన్మనే ।
ప్రసాదలబ్ధ పరమప్రాప్య కైంకర్య శాలినే ॥

శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవం ।
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిమ్ ॥

వాఴి తిరువాయ్ మొఴిప్పిళై మా దగవాల్ వా వాఴుమ్
మణమాళమామునివన్ వాఴియవన్, మాఱన్
తిరువాయ్ మొఴిప్పొరుళై మానిలత్తోర్
తేరుమ్బడి యురైక్కుం శీర్
శెయ్య తామరై తాళిణై వాఴియే
శేలవాఴి తిరునాబి వాఴియే
తుయ్యమార్బం పురినూలుం వాఴియే
సుందరత్తిరుత్తోళిణై వాఴియే
కైయుమేందియ ముక్కోలుం వాఴియే
కరుణై పొంగియ కణ్ణిణై వాఴియే
పొయ్యిలాదమణవాళమాముని
పుందివాఴ్ పుగఴ్ వాఴ్ వాఴియే
అడియార్ గళ్వాఴ్ అరంగనర్ వాఴ్
శఠకోపన్ తం తమిఴ్నూల్ వాఴ్



కడల్ శూఴ్ంద మన్నులగ్ం వాఴ్
మణవాళమామునియే ఇన్నుమొరునుత్తాండిరుమ్ ॥

శ్రీమతే రమ్యజామాతృమునీంద్రాయ మహాత్మనే ।
శ్రీరంగవాసినే భూయాత్ నిత్యశ్రీర్నిత్య మంగళమ్ ॥

కవాట బంధనము (మందిర ద్వారములు దగ్గరకు వేయుట) చేసి

జితం తే పుండరీకాక్ష నమస్తే విశ్వభావన ।
నమస్తేఽస్తు హృషీకేశ మహాపురుష పూర్వజ ॥

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన ।
యత్కృతంతు మయాదేవ పరిపూర్ణం తదస్తు తే ॥

ఉపచారాపదేశేన కృతానహరహర్మయా ।
అపచారానిమాన్ సర్వాన్ క్షమస్వ పురుషోత్తమ ॥

కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్ ।
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి

అని నమస్కారము చేసి నిత్యకృత్యములను చేసికొనవలెను.

# కృష్ణ యజుర్వేదీయ

# శ్రీవైష్ణవ సంధ్యావందనము

## (ప్రాణప్రతిష్ఠాసహిత యజ్ఞోపవీతధారణ విధి, గృహతిరువారాధన సమేతము)

**గాయత్రీ ప్రచురణలు**

హైదరాబాద్ - 10

**మా ఇతర ప్రచురణలు**

| | | |
|---|---|---|
| 1. | కాకతీయశాసనాలు - ఆంధ్రభాషాపరిశీలనము (సిద్ధాంత వ్యాసము) | అలభ్యం |
| 2. | బెజ్జంకి దేవాలయ శిల్పవిశేషాలు | అలభ్యం |
| 3. | మనుస్మృతి - తెలుగు తాత్పర్యంతో | రూ. 150/- |
| 4. | పరాశరస్మృతి - తెలుగు తాత్పర్యంతో | రూ. 50/- |
| 5. | ఆపస్తంబ ధర్మసూత్రము - తెలుగు తాత్పర్యంతో | రూ. 80/- |
| 6. | ఆపస్తంబ గృహ్యసూత్రము - తెలుగు తాత్పర్యంతో | రూ. 80/- |
| 7. | ఆశ్వలాయన గృహ్యసూత్రము - తెలుగు తాత్పర్యంతో | రూ. 100/- |
| 8. | శ్రీసుదర్శన శతకము - మూలము | అలభ్యం |
| 9. | శ్రీమద్భాగవతము రెండు సంపుటములు - మూలము | రూ. 200/- **(తగ్గింపువెల)** |
| 10. | శ్రీహయగ్రీవ స్తోత్రము - మూలము | రూ. 3/- |

ప్రతులకు :-

**శ్రీమతి ఎన్.రంగనాయకమ్మ,**

7-1-110, రెడ్డి ఎన్‌క్లేవ్,

దేవుని ఆల్వాల, హైదరాబాద్ - 10.

ఫోన్ : **040-27972038.**

గాయత్రీ ప్రచురణలు

సంకలనకర్త :

**డా॥ నల్లంతిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు**

వెల : **రూ.10/-**

ప్రతులకు

**శ్రీమతి ఎన్.రంగనాయకమ్మ**

7-1-110, రెడ్డి ఎన్‌క్లేవ్

దేవుని ఆల్వాల, హైదరాబాద్ - 10

ఫోన్ : **040-27972038**

డి.టి.పి. : **మా డిజిటల్ ఆర్ట్స్**

ఫోన్ 9391301348

ముద్రణ : **ఇమేజ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

ఫోన్ : 9848021518



ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయైర్ముఖైస్త్రీక్షణైః
యుక్తామిందునిబద్ధ రత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికామ్ ।
గాయత్రీం వరదాభయాంకుశకశాం శుభ్రం కపాలం గదాం
శంఖం చక్రమథారవిందయుగళం హస్తైర్వహంతీం భజే ॥

www.yadagirigutta.com